www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, డిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.


పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

యాదాద్రి భువనగిరి | సోమవారం 21, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 278 | పేజీలు: 08 | వెల: 5/

# ఆర్ ఆర్ ఆర్ పక్కనే రైలు!

- ఇప్పటివరకు రింగు రోడ్డుకు 4-5 కిలోమీటర్ల దూరంలో రైల్వే మార్గం నిర్మాణానికి సర్వే
- రెండూ పక్కపక్కనే నిర్మిస్తే మేలనే నిర్ణయానికి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- భూసేకరణ ఇబ్బంది తప్పడంతోపాటు రవాణా, ప్రయాణాలకు అనుకూలం.. మళ్లీ కొత్తగా సర్వే!
- ఫ్యూచర్‌సిటీ నుంచి అమరావతికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డు.. ఆ రోడ్డు పక్కనే హైస్పీడ్ రైలు
- రోడ్డు, రైలు మార్గాలకు కలిపే భూసేకరణ.. ఢిల్లీలో కీలక చర్చ.. కేంద్రం పచ్చజెండా!

**హైదరాబాద్, జులై 20 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో రీజినల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్)కు సమాంతరంగా ప్రతిపాదించిన రైలు మార్గంలో మార్పు జరగనుంది. రీజినల్ రింగు రైలుగా పిలుస్తున్న ఈ మార్గాన్ని.. రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా నాలుగైదు కిలోమీటర్ల దూరంలో నిర్మించాలని గతంలో నిర్ణయించారు. కానీ రోడ్డు పక్కనే రైల్వే మార్గం నిర్మించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమికంగా నిర్ణయించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇటీవల సీఎం ఢిల్లీ పర్యటనలో దీనిపై చర్చ జరిగిందని, కేంద్రం నుంచి సానుకూల స్పందన వచ్చిందని తెలిసింది. ఇప్పటికే జరుగుతున్న సర్వే ప్రకారం.. రీజినల్ రింగు రోడ్డుకు, రైలు మార్గానికి మధ్య సుమారు 4-5 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రోడ్డు, రైలు మార్గాలు రెండూ ఒకే జిల్లాలు, ప్రాంతాల మీదుగా వెళతాయి. ఈ క్రమంలో రెండింటి కోసం వేర్వేరు చోట్ల భూసేకరణ చేయడం ఇబ్బందికరంగా మారుతుందని, ప్రజలకూ సమస్యేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచనకు వచ్చినట్టు తెలిసింది. వాటిని పక్కపక్కనే నిర్మిస్తే భూసేకరణ ఇబ్బంది తగ్గుతుందని, సరుకు రవాణాకు, ప్రజల ప్రయాణాలకు సులువుగా ఉంటుందని భావిస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే రెండింటినీ పక్కపక్కనే నిర్మించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.



**అమరావతికి హైస్పీడ్ రైలు, గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు..**

ఉమ్మడి ఏపీ విభజన చట్టంలో హైదరాబాద్–విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డు (పాత రహదారులను వాడకుండా పూర్తిగా కొత్త అలైన్‌మెంట్‌తో నిర్మించే రోడ్డు) నిర్మాణానికి హామీ ఉంది. ఈ క్రమంలో ఫ్యూచర్‌సిటీ నుంచి అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను, ఇదే ప్రాంతంలో నిర్మించాలని భావిస్తున్న డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం పోర్టు వరకు కొత్త రైలు మార్గాన్ని మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది. ఇక్కడ కూడా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేకు పక్కనే కొత్త రైలు మార్గాన్ని నిర్మిస్తే బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇక్కడి రైలు మార్గాన్ని 'హైస్పీడ్' కారిడార్‌గా నిర్మించాలని.. అది రెండు రాష్ట్రాలకే కాకుండా ఇరుగుపొరుగు రాష్ట్రాలకు కూడా ఉపయుక్తమని భావిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయిన సందర్భంగా ఈ అంశాలు చర్చకు వచ్చినట్టు సమాచారం.

సీఎం ఆలోచన బాగుందని ప్రశంసించిన కేంద్రమంత్రి.. అందుకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించినట్టు తెలిసింది. మరోవైపు ఫ్యూచర్‌సిటీ నుంచి అమరావతికి నిర్మించే రోడ్డు ఏయే ప్రాంతాల మీదుగా చేపట్టాలనే అంశాన్ని పరిశీలించే బాధ్యతను ఒక సంస్థకు అప్పగించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈరోడ్డు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు, నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడకు దక్షిణం వైపుగా ఉండనుంది.

**రూ.15,750 కోట్లతో రైల్వే ప్రాజెక్టు..**

దేశవ్యాప్తంగా రైలు మార్గాల విస్తరణలో భాగంగా కేంద్రం 2023లో తెలంగాణకు రీజినల్ రింగు రైలు ప్రాజెక్టును మంజూరు చేసింది. వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల మీదుగా ఈ రైలు మార్గాన్ని ప్రతిపాదించారు. నిర్మాణానికి దాదాపు రూ.15,750 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు.

వివిధ రకాల సర్వేలు నిర్వహించిన అధికారులు.. తాజాగా ఫైనల్ లొకేషన్ సర్వే (ఎఫ్ఎస్ఎల్) పూర్తిచేశారు. భూసేకరణకు సంబంధించిన ప్రక్రియ ఏదీ ప్రారంభం కాలేదు. ఈ క్రమంలోనే తొలి ప్రతిపాదనను ఉపసంహరించుకుని.. రీజినల్ రింగు రోడ్డు పక్కనే రైలు మార్గాన్ని నిర్మించాలనే అంశం తెరపైకి వచ్చింది. దీనితో రీజినల్ రోడ్డు కోసం సేకరించే భూమికి పక్కనే.. రైలు మార్గానికి అవసరమైన భూమిని సేకరించనున్నారు.

# బోనమెత్తిన భాగ్యనగరం

**హైదరాబాద్, జులై 20 (వార్త వేదిక సూర్య):** భాగ్యనగరం బోనమెత్తింది. బోనాల జాతరతో సందడిగా మారింది. హైదరాబాద్ మహా నగర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా సాగింది. అమ్మవారి ఆలయాలకు ఉదయం నుంచే భక్తులు బోనాలతో బారులు తీరారు. ఆదివారం సెలవు దినం కావడంతో నగరంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. లాల్‌దర్వాజా సింహవాహిని మహాకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

**ఘనంగా లాల్‌దర్వాజా మహాకాళి బోనాలు**

హైదరాబాద్ లోని లాల్‌దర్వాజా సింహవాహిని మహాకాళి అమ్మవారి బోనాల జాతర ఘనంగా జరిగింది. ఉదయం అమ్మవారికి కుమ్మరి బోనం సమర్పించారు. ఆలయం వద్ద నాలుగు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. బోనాలు తెచ్చేవారి కోసం ప్రత్యేక క్యూలైన్ అం దుబాటులో ఉంచారు. 1200 మంది పోలీసులు, 10 షీ టీమ్స్‌తో ఆలయం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా 2 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. అమ్మవారిని మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టిటిడి ఛైర్మన్ బీఆర్‌నాయుడు దర్శించుకున్నారు. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ఆలయానికి వచ్చారు.

**మహాకాళి ఆలయాన్ని సందర్శించిన కిషన్‌రెడ్డి**

బోనాల ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అంబర్‌పేటలోని మహాకాళి ఆలయంలో బోనాల జాతర ఆదివారం ప్రారంభమైంది. ఈ ఆలయాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేయర్ విజయలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వారిని ఆలయ నిర్వాహకులు సన్మానించారు. అలాగే, కాంగ్రెస్ సీనియర్ నేత



వి.హనుమంతరావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

**మహంకాళేశ్వర దేవాలయంలో ఈటెల పూజలు**

బోనాల సందర్భంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆలంమండి శ్రీశ్రీ మహంకాళేశ్వర దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యక పూజలు నిర్వహించారు. అలాగే ఉప్పుగూడ శ్రీ మహంకాళి దేవాలయం, గౌలిపుర పటేల్ నగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో , శ్రీ మాతా నల్లపోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాలతో పాటు సుల్తాన్‌షాహి శ్రీ జగదాంబ దేవి ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో ఈటెల రాజేందర్ పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి రూ.1,290 కోట్లు

**హైదరాబాద్, జులై 20 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,290 కోట్ల నిధులను కామన్ గుడ్ ఫండ్ నుంచి విడుదల చేయడం జరిగిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ మహానగరంలో జరిగేటువంటి బోనాల ఉత్సవాల కోసం 20 కోట్ల రూపాయల నిధులను ప్రత్యేకంగా విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఆదివారం లాల్ దర్వాజా బోనాల ఉత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు అంటే తెలంగాణ సంస్కృతి అని, ఈ సంస్కృతిని అనాదిగా ఆచరిస్తూ వస్తున్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకుంటున్న సంగతి మనకందరికీ తెలిసిందే.

గోల్కొండలో మొదలయ్యే ఈ బోనాలు ఉత్సవాలు సికింద్రాబాద్ నుంచి లాల్ దర్వాజాలో వెలసియున్న సింహ వాహిని మహంకాళి అమ్మవారి దగ్గర వరకు జరుగుతున్న ఈ ఉత్సవాలు జరుగుతున్నాయని, అత్యంత ప్రశాంతంగా భక్తి



ప్రపత్తులతో నగరంలో ఈ ఉత్సవాలు కొన సాగడం ఆనందదాయకం అన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉద్యోగులు, సిబ్బంది, అత్యంత జాగరూకతతో వ్యవహరిస్తున్నారని, ఈ బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తోందని చెప్పారు. ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరిస్తున్న భక్తులకు సిబ్బందికి ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.



చౌటుప్పల్‌లో ఆదివారం భారీ వర్షం కురిసిన దృశ్యం



# కాటేపల్లి టైర్ల కంపెనీని పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇబ్బంది జరిగితే సహించేది లేదు**

**మోటకొండూర్, జూలై 20 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన టైర్ల కంపెనీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య సందర్శించారు. తాజాగా పలు యూట్యూబ్ సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఆధారంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే స్వయంగా క్షేత్రస్థాయిలో కంపెనీని పరిశీలించారు అక్కడ జరిగే క్రియలను పరిశీలించారు. రైతులకు ఎంతవరకు ఇబ్బంది కలుగుతుందని,



కంపెనీ ఏర్పాటుకు గతంలో పర్మిషన్ తీసుకున్నారా ఇప్పటి ప్రభుత్వంలో పర్మిషన్ తీసుకున్నారా అడిగి తెలుసుకున్నారు.

గతంలో తీసుకున్న పర్మిషన్ పై కంపెనీ ఏర్పాటు అయితే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై తమపై తమ ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అప్పటి గ్రామ పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ గ్రామసభల ద్వారా ఆ కంపెనీ ఏర్పాటు కోసం అనుమతులు ఇవ్వడంతో పాటు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు.

కంపెనీలో అన్ని ప్రక్రియలను పరిశీలించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పొల్యూషన్ బోర్డ్ అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఈ ప్రాంతంలో ఏర్పడిన కంపెనీల పరిమిషన్స్ పై జరుగుతున్న కాలుష్యంపై పూర్తి విచారణ జరపాలని, ఒకవేళ ఈ కంపెనీ ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉంటే కంపెని మూసివేయాలన్నారు.



# అక్రమంగా లారీలో తరలిస్తున్న ఆవులను పట్టుకున్న పోలీసులు

**చౌటుప్పల్, జూలై 20 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వచ్చిన టిఎస్ 12 యూఏ 5453 నెంబర్ గల లారీని తనిఖీ చేయగా అందులో 18 ఆవులు, 17 ఎద్దులు ఉన్నాయని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. అట్టి పశువులను కొత్తగూడెం సంత నుండి కొనుగోలు చేసి హైదరాబాద్ లోని బహదూర్ పూర్ కు లారీలో అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని హైదరాబాద్ లోని సైదాబాద్‌కు చెందిన లారీ డ్రైవర్ మహమ్మద్ మోహునుద్దీన్ (40)ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అధ్వానంగా చెత్త నిర్వహణ

**నల్లగొండ, జూలై 20 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో దవాఖాన వ్యర్థాలు అన్ని క్రిటికల్ కేర్ పక్కన పడబోశారు. బర్రెలు వచ్చి ఆ వ్యర్థాలను తింటున్నాయి. ఆ బార్లు ఇచ్చే పాలు మనుషులు తాగుతే ఎన్ని రోగాలు వస్తాయోనని, అసలా బర్రెలు ఆసుపత్రి లోపలికి ఎలా వస్తున్నాయి, ప్రభుత్వ సూపరిండెంట్ హాస్పిటల్ మెయింటెనెన్స్ చేస్తున్నారా లేదా అని అటుగా వెళ్తున్న జనాలు అనుకుంటూన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే

**నల్లగొండ,జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి,ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ,



మొగిలిదొరి గ్రామాల్లో మంజూర్కైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేసారు.

## తంగెళ్ల గోవర్ధన్ రెడ్డికి నివాళులర్పించిన నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ, జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ మండలం దోమలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తంగెళ్ల గోవర్ధన్ రెడ్డి మరణించడంతో..నేడు వారి దశదినకర్మలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే



కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ మారగొని గణేష్, స్థానిక నాయకులు భీమనపల్లి నగేష్ అవిశెట్టి నరసింహ, ఏనుగు నర్సిరెడ్డి,బోల్ల స్వామి బీమనపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పాక వెంకటయ్య విగ్రహ ఆవిష్కరణ

**దేవరకొండ, జూలై 20 (వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి ,మండలం పెండ్లిపాకల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాక వెంకటయ్య ప్రధమ వర్ధంతి మరియు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యుడు & పిఏసిఎస్



చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో పాటు కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి , కొండమల్లేపల్లి బీసీ సెల్ అధ్యక్షుడు బోయిని శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ రామావత్ మధు,మాజీ ఉప సర్పంచ్ కస్తూరి జగదీశ్, బచ్చనబోయిన అనిల్, పాండు నాయక్, కాటి బ్రహ్మయ్య, కాటి వెంకన్న, మూడవత్ నగేష్, పిల్లి చంద్రయ్య, బోయిని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## పల్లెపహాడ్ ఘనంగా బోనాలు

**తుర్కపల్లి, జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అన్ని కుటుంబాలు ఆషాడ మాసం చివరి మాసం



సందర్భంగా మహిళలు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధ్వంసమైన "మోరీ"కీ మరమ్మతుల మోక్షం..

**తేలికపాటి వర్షానికే మోరీ ధ్వంసం..**

**ఈనెల 18న "వార్త వేదిక సూర్య దినపత్రిక" లో ప్రచురించిన వార్త"కు స్పందించిన మున్సిపల్ అధికారులు**



**మోత్కూరు, జూలై20(వార్త వేదిక సూర్య):** మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీలో తేలికపాటి వర్షానికే మోరీ ధ్వంసం ఈనెల 18న "వార్తా వేదిక సూర్య" దినపత్రికలో ప్రచురించిన వార్త"కు మున్సిపల్ అధికారులు స్పందించి ధ్వంసమైన మోరీ" గోడను మున్సిపల్ అధికారులు స్పందించి ఆదివారం నాడు మరమ్మతులు చేయించారు. మోరీపై గోడ"ను వెంటనే నిర్మాణం పై ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






### నేను నిరుపేద వృద్ధురాలిని, నాకు పిల్లలు లేరు..

# న్యాయం చేయాలి

**కోర్టు ఉత్తర్వులు ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసిన తహసిల్దారుపై చర్యలు తీసుకోవాలి : అంతటి లింగమ్మ**

**నల్లగొండ, జూలై 20 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ తన భూమిని అక్రమంగా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసిన నాయబ్ తాహసిల్దారుపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని, బాధితురాలు అంతటి లింగమ్మ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నల్గొండ మండలం అన్నపర్తి గ్రామానికి చెందిన అంతటి లింగమ్మ భర్త చిన్నలింగయ్య సర్వే నెంబర్ 430 /ఆ/1/1 నన్ను 1.36 భూమిని అదేవిధంగా 4.30ఆ లో 2.36 ఎకరముల భూమిని అక్రమంగా ఇతరులకు తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తున్న నాయబ్ తహసిల్దార్ పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై ఆర్డీవోను కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు వివరించారు. తన భర్త రెండవ భార్య కుమారుడు పలువురికి లంచాలు ఇచ్చి, ఈ చర్యలకుపాల్పడినట్లు ఆమె ఆరోపించారు. తనకు పిల్లలు లేరని, తన అన్నదమ్ముల వద్దనే ఆశ్రమం పొందుతున్నానని అన్నారు. భూమికి సంబంధించి ఒరిజినల్ పట్టా యాజమాన్య హక్కు పుస్తకాలు తన వద్దనే ఉన్నప్పటికీ ఇతరులకు రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని ఆమె ప్రశ్నించారు, నిరుపేద వృద్ధురాలైన తనకు న్యాయం చేయాలని కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్‌లు ఇవ్వాలి

**- సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్**

**చౌటుప్పల్, జూలై 20 (వార్తా వేదిక సూర్య):** సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ కుటుంబ యజమాని భర్తను కోల్పోయి కొన్ని సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు ఆసరా పింఛన్ అందడం లేదు ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూ



ఇబ్బందులు పడుతున్నారు కావున ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటు కాలయాపన చేస్తూనా అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికైన మన తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క మహిళలకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను.

## సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 20(వార్త వేదిక సూర్య):**
మునుగోడు అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిగారి సహకారంతో చెక్కులు మంజూరు పుట్టపాక గ్రామంలో చేయించడం జరిగింది.
చెక్కులు తీసుకున్నవారు
రూ:లు 60000/- తేలుకుంట్ల చంద్రయ్య
రూ:లు 24000/- గోపరాజు జ్యోతి భర్త కిరణ్
రూ:లు 19000/- దుర్గి పార్థు తండ్రి శ్రీనివాస్
రూ:లు 18000/- గంజి శ్రీలత తండ్రి సిద్ధప్ప
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గజం సత్యనారాయణ
జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి, జెల్లా మార్కండేయ గజం సత్యనారాయణ, కానుగుల యాదయ్య గంజి



వెంకటేశం, పిట్ట కృష్ణ కొత్త విజయ్ కుమార్, పెంబల కృష్ణ డాక్టర్ గంజి వెంకటేశ్వర్లు, పగిడిమర్రి భావనాఋషి పున్న చంద్రశేఖర్, బండారు దేవయ్య చెరుపల్లి రామలింగం, బయ్య రాజు సుక్క కృష్ణ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాజీవ్ ట్రస్ట్ సహకారంతో బాధితునికి ఆర్థిక సహాయం

**చౌటుప్పల్,జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 17వ వార్డులో నివసిస్తున్న నిరుపేద ఆటో డ్రైవర్ షేక్ షబ్బీర్ షుగర్ కారణంగా ఒక కాలు తీసివేయడం జరిగినదని తెలుసుకున్న రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో రాజీవ్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ ఎండి ఖయ్యూం చేతుల మీదుగా ఆదివారం బాధితునికి రూ. 10వేలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, నాయకులు చోటే బాబా, షాది ఖానా



చైర్మన్ షేక్ కరీం, ఎజాస్ పాషా, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కేఎచ్ఆర్

**ఆత్మకూరు (ఎం), జూలై 20 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కేఎచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకు కట్ చేసి,శాలువతో సత్కరించి,పూల బొకే అందజేసి,స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రారెడ్డి, లాగ్గాని రమేష్,ప్రవీణ్ రెడ్డి, సత్యనారాయణ, శంతన్ రాజు,నాగరాజు, సురేందర్,శ్రీను, సురేందర్,నవీన్, మహేష్, నవీన్‌రెడ్డి,శరత్,మదన్,సాయి,ప్రదీప్,మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి

**మోత్కూరు,జూలై 20(వార్త వేదిక సూర్య):**
ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని ముత్యాలమ్మ తల్లి ఆటో యూనియన్ నూతన అధ్యక్షులు బుంగ నవీన్ అన్నారు. ఆదివారం నాడు మోత్కూరు పట్టణంలో ముత్యాలమ్మ తల్లి నూతన



కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు నవీన్ విలేకరులకు తెలిపారు. అధ్యక్షుడుగా బుంగ నవీన్ , గౌరవ అధ్యక్షులుగా తొంట తిరుపతయ్య ,ఉపాధ్యక్షులు బోడ సోమ నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా దోర్నం సతీష్ , కోశాధికారిగా బోడ భాస్కర్ కార్యవర్గ సభ్యులుగా నోముల రమేష్ నేత, బోడ రవి, ఎర్రవెల్లి ముత్తయ్య, పోతరాజు మల్లయ్య, తొంటరవి, ఎర్రబెల్లి మహేష్, తొంట యాదగిరి, ఎర్రవెల్లి స్వామి, బోడ కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతన అధ్యక్షులు నవీన్ ప్రకటించారు.

## సీనియర్ జర్నలిస్ట్ బొడ్డుపల్లి వెంకటేశ్వర్లను పరామర్శించిన డీఎస్పీలు వెంకట్ రెడ్డి, భాస్కర్

**మోత్కూరు,జూలై 20(వార్త వేదిక సూర్య):**
సీనియర్ జర్నలిస్ట్ ,( కూకట్ పల్లి మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు) తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి కిష్టమ్మ ఇటీవల మోత్కూరులో అనారోగ్యంతో



మరణించారు. ఆమె మరణించిన విషయాన్ని తెలుసుకొని ఆదివారం నాడు డి.ఎస్ .పి లు కడారు వెంకట్ రెడ్డి, వేముల భాస్కర్ కిష్టమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లను పరామర్శించారు. ఈ నివాళులర్పించిన వారిలో వారి వెంట ఏనుగు జితేందర్ రెడ్డి గూదె, మధుసూదన్ యాదవ్, శ్రీధర్ గౌడ్, కోటయ్య , వివిధ పార్టీల నేతలు, బాల్యమిత్రులు తదితరులు ఉన్నారు.

# వాహనాల తనిఖీ

**మోత్కూరు, జూలై 20(వార్త వేదిక సూర్య):**
లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని ఏ.ఎస్.ఐ వెంకన్న అన్నారు. ఆదివారం నాడు మున్సిపల్ పరిధిలోని శ్రీకాంత్ చౌరస్తా వద్ద వాహనాలను ముమ్మరంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్, హెల్మెట్, వాహనాల పత్రాలను తమ వెంట తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








## నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా
# బోనాల జాతర

### పలు చోట్ల హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్, జూలై 20(వార్త వేదిక సూర్య):** తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం పట్టే బోనాల జాతర ఈరోజు కంటోన్మెంట్ ప్రజలు నియోజకవర్గ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గంలోని అన్ని వార్డులు, బస్తీలు, కాలనీలు ప్రజలతో మమేకమై కలియతిరిగి, అమ్మవార్లను దర్శించుకుని, ప్రజలందరూ అమ్మవార్ల అనుగ్రహంతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. పలు దేవాలయాల వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అత్యంత నియమ నిష్ఠలతో బోనాల పండుగను జరుపుకుంటారని, తెలంగాణ సంస్కృతికి ఈ బోనాలు నిలువుటద్దమని, ఆడపడుచులు అమ్మవార్లకు బోనాలను సమర్పించి, తమ కుటుంబాలు, ప్రజలు బాగుండాలని కోరుకుంటారని, భవిష్యత్తు తరాలు కూడా ఈ సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లి తెలంగాణ కీర్తిని మరో మెట్టు పైకి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆయా బస్తీల కాలనీల పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ కట్ట మైసమ్మ పోచమ్మ దేవతలకు బోనం సమర్పించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూలై 20(వార్త వేదిక సూర్య):** ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా చిలకలగూడ శ్రీ కట్ట మైసమ్మ పోచమ్మ దేవతలకు కార్పొరేటర్ డాక్టర్



హేమ సామల కుటుంబంతో కలిసి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు

## మీరపేట్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**సికింద్రాబాద్, జూలై 20(వార్త వేదిక సూర్య):** ఆషాఢ మాసం పురస్కరించుకొని మీరపేట్ పలు ఆలయంలో అంగరంగా వైభవంగా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్తా మధు– రత్నకుమారి



కుటుంబ సభ్యులతో కలిసి బోనం సమర్పించి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిలకమూడి మల్లేశ్వరరావు, సావిత్రమ్మ, నాగమణి, లకృతి, రిశ్విత్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికి బోనమెత్తిన హనుమాన్
# మున్నూరు కాపు యువజన సంఘం

**కోరుట్ల, జూలై 20(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణంలోని శ్రీ హనుమాన్ రైతు మున్నూరు కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ తల్లి అమ్మ వారికి ఆదివారం రోజున భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. బెల్లపు శాఖ పెరుగన్నం నైవేద్యంగా సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి



పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని కర్షకులు పంటలు బాగా పండిస్తే పాడి పంటలతో రాష్ట్రమంతా సుభిక్షంగా ఉంటుందని ఆక్షేపించారు ఈ కార్యక్రమం లో బండారి శంకర్, బండారి శ్రీనివాస్, పుప్పాల సత్యనారాయణ, జాప భూమయ్య, శ్రీరాముల ప్రదీప్ శ్రీ రాముల అమరేందర్‌లు పాల్గొన్నారు.







## ఆదర్శ కాలనీలో వైభవంగా
# బోనాల సంబరాలు

### ఆదర్శ కాలనీ మారుమోగిన డప్పుల మోత
### బోనాల పండుగ భక్తి పారవశ్యంలో మహిళలతో నిండిన దేవాలయ ప్రాంగణం
### బోనాల శోభకు నిలువెత్తు నిదర్శనం ఆదర్శ కాలనీ

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 20(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. తెల్లవారుజామున శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లికి అభిషేకం, పట్టు వస్త్రాలు సమర్పణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. సాయంత్రం ఆలయ కమిటీ, యువత ఆధ్వర్యంలో పోతారాజుతో నృత్యాల మధ్య, తోట్టెల్లా ఊరేగింపుగా బోనాలు ఊరేగించారు. ఈ ఊరేగింపులో మహిళలు భారీగా పాల్గొని అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, తెలంగాణలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. ఇది మహిళల భక్తిశ్రద్ధలతో జరుపుకునే మహత్తర పండుగ. ఆదర్శ కాలనీలో జరిగిన బోనాల ఉత్సవం అనేక ప్రత్యేకతలతో నిలిచింది. అమ్మవారికి అర్పించిన బోనం ప్రతి ఇంటికి శాంతి, సంపదను తీసుకొచ్చేలా చేయాలని కోరుకుంటున్నాం, అని వారు అన్నారు.

సాంప్రదాయాలను, సంస్కృతిని పరిరక్షిస్తూ యువత భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ పండుగ భవిష్యత్ తరాలకు గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. దేవాలయ కమిటీ, మహిళా సంఘాల కృషి ప్రశంసనీయం, అని ఇంకొంతమంది ప్రముఖులు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. ఇది మహిళల భక్తిశ్రద్ధలతో జరుపుకునే మహత్తర పండుగ.

ఆదర్శ కాలనీలో జరిగిన బోనాల ఉత్సవం అనేక ప్రత్యేకతలతో నిలిచింది. అమ్మవారికి అర్పించిన బోనం ప్రతి ఇంటికి శాంతి, సంపదను తీసుకొచ్చేలా చేయాలని కోరుకుంటున్నాం,అని వారు అన్నారు. సాంప్రదాయాలను, సంస్కృతిని పరిరక్షిస్తూ యువత భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ పండుగ భవిష్యత్ తరాలకు గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. దేవాలయ కమిటీ, మహిళా సంఘాల కృషి ప్రశంసనీయం, ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

# సీజనల్ వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### ఒక మార్పు - అభివృద్ధికి మలుపు : మున్సిపల్ కమిషనర్ రవీందర్

**కోరుట్ల, జూలై 20(వార్త వేదిక సూర్య):**
100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారం రోజున కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాలతో పట్టణంలోని పలు వార్డులో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వలపై ఆయిల్ బాల్స్ స్ప్రే చేయడం వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరం అని తెలిపినారు మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో తనిఖీలు నిర్వహించిన సందర్భముగా అనేక ఇళ్ల వద్ద పూల కుండీలు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి కుండీలు వాటిలో నీరు నిలిచిపోయి దోమల లార్వా వృద్ధికి అనుకూలమైన వాతావరణం నెలకొందని ఆయన గుర్తించారు కూలర్లు కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.

కుండీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తీసివేయాలి మీ ఇంటిలో ఉండే టైర్లలో కూలర్లలో నీటి తొట్టెలలో డ్రమ్ములలో పూల కుండీలలో నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలి.మీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ మలేరియా



చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి లేబర్ కార్డులు ఇవ్వాలి : ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ

**నల్లగొండ,జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
రాష్ట్రంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, దరఖాస్తు చేసుకున్న అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులకు లేబర్ కార్డులను వెంటనే అందించాలని ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ (ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయం) లో ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (బి ఓ సి – ఐ ఎఫ్ టి యు అనుబంధం) నలగొండ పట్టణ ముఖ్యుల సమావేశం తాలూకా ఎంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్షలాది మంది కార్మికులు భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్నారని, వారికి సంక్షేమ బోర్డు ద్వారా అందించాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాల్సిన పథకాలను కనీసం లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం కల్పించి వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కోరారు. సాధారణ మరణానికి




ఐదు లక్షలు, ప్రమాద మరణాలకు 10 లక్షల వరకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మహిళా కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని తెలిపారు. వారికి హెల్త్ కార్డులు, పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో ప్రభుత్వమే 150 రోజుల వరకు రోజువారి కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం నల్గొండ పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా: బుట్టి సైదులు, ఉపాధ్యక్షులుగా వల్కి శంకర్, ప్రధాన కార్యదర్శిగా తాలూకా ఎంకన్న, సహాయ కార్యదర్శిగా గోలి మల్లేష్, కోశాధికారిగా మందడి శేఖర్ రెడ్డి, సభ్యులుగా తీగల ఆంజనేయులు, పోతపాక మధు, కుమార్, కొత్తపల్లి గణేష్, కత్తుల దొరబాబులను ఎన్నుకున్నారు.

# సూర్యాపేటలో ఖాసీంపేట బేతెస్థ మినిస్ట్రీస్ 18వ వార్షికోత్సవం

### జ్యోతిర్మయుడు అద్భుత స్తుతి గీతాలు పాటల పుస్తకం ఆవిష్కరణ

**నల్లగొండ,జూలై 20 (వార్తా వేదిక సూర్య):** స్థానిక ఖాసీంపేట 4వ వార్డు సూర్యాపేట లో బేతెస్థ మినిస్ట్రీస్ 18 వ వార్షికోత్సవం బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు పాస్టర్ రాజేష్ లివింగ్ హోప్ చర్చ్ హైదరాబాద్ పాల్గొని దేవుని వాక్యాన్ని బోదించారు అనంతరం పాస్టర్ సిహెచ్ శ్యామ్ ప్రసాద్ సువార్త చర్చ్ కో ఆర్డినేటర్ ఆంధ్ర %డ% తెలంగాణ మరియు బిషప్ యం పి హెచ్ యస్ మోజెస్ బేతెస్థ మినిస్ట్రీస్ జ్యోతిర్మయుడు అద్భుత స్తుతి గీతాలు పాటల బుక్ ప్రతిష్ట చేసి ప్రారభించారు. అనంతరం వెయ్యి మంది భక్తులకు




ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్, హెప్సిబా మాట్లాడుతూ.. ఎన్నో శ్రమల మధ్యలో అన్నో అద్భుతాలు చేసి ఈ 18 సంవత్సరాలు కాపాడిన యేసు క్రీస్తూ దేవాతి దేవునికి కృతజ్ఞతలు తెలియపర్చుచున్నాము అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో చార్లెట్ హోం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్,పాస్టర్ గుగులోత్ బాలాజీ నాయక్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పాస్టర్ యం రూబెన్పాస్టర్ కొండేటిలాజర్,పాస్టర్జీడీ సుందర్, పాస్టర్ వరికుప్పల మత్తయి, రెవ. బొక్క ఏలీయా రాజు, రెవ. డి.జాన్ ప్రకాష్,యడవెల్లి బిక్షం, యేసు పాదం, తీతు, పేతురు, యాకోబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ ఆన్లైన్ బెట్టింగ్, లోన్‌యాప్‌లను నిషేధించాలి

**డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి**

**ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.**

**డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి**



గట్టుప్పలజూలై 20(వార్త వేదిక సూర్య): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ మరియు లోన్ యాప్ లను అరికట్టాలని రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని జులై 24 న జరిగే యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి పిలుపు నిచ్చారు. ఆదివారం గట్టుప్పలలో యువ చైతన్య సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేడు యువతను పట్టిపీడిస్తు, బానిసలుగా చేస్తున్న గంజాయి డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను అరికట్టి యువతను చైతన్యం చేయడానికి సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గతంలో గంజాయి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అనేకచోట్ల అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించామని గుర్తుచేశారు. యువతీ యువకులు తెలిసి తెలయాని వయసులో చేస్తున్నటువంటి అసాంఘిక కార్యకలాపాల వైపు యువత వెళ్లకుండా, వారి దగ్గరకు డ్రగ్స్ అనే మహమ్మారి దరి చేరకుండా యువతలో మార్పు తీసుకురావడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. యొక్క యాప్స్ ను ప్రచారం చేస్తున్నటువంటి యూట్యూబర్లపై , చర్యలు తీసుకొని వారిపై పీడి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారూ. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు టేకుమట్ల కృష్ణ, ఉపాధ్యక్షులు రావుల వెంకన్న, పరసగోని నితిన్, వ్యక్యాస మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, రైతు సంఘం మండల అధ్యక్షులు ముస్కు బుచ్చిరెడ్డి , చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం, డివైఎఫ్ఐ మాజీ గ్రామ అధ్యక్షులు కర్నాటి యాదయ్య, సిఐటియు నాయకులు చంద్రయ్య, చేనేత నాయకులు జెల్లా శ్రీను,నాయకులు చెరుపల్లి సత్తయ్య, కృష్ణయ్య, శశి తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆత్మకూరు (ఎం), జూలై 20 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతి , వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై క్షేత్రస్థాయిలో మార్నింగ్ వాక్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిని,వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కాలనీలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎక్కడికి వచ్చాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే త్వరితగతన బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని,మొదటి విడతగా ఆలేరు



నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా,ఇందిరమ్మ ఈ ప్రజాప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా పలు కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు లేవని వాటిని పరిశీలించి విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ,మాజీ జడ్పీటీసీ



కొడిత్యాల నరేందర్ గుప్తా,ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినోద,మాజీ సర్పంచ్ నగేష్,ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్,వెంకట్ రెడ్డి,అనంత రెడ్డి, మల్లేష్,హనుమంత్ గౌడ్,భాస్కర్,ఉగ్గే నరేష్, అనిల్, మహేష్, సుభాష్, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సిద్ధమవుతున్న బీజేపీ దోనూరు వీరారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, జూలై 20(వార్త వేదిక సూర్య): స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో సర్వేల్, పుట్టపాక,పల్లగట్టు తండాల .ఎంపీటీసీల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ మండలంలోని జడ్పిటిసి,ఎంపీపి గెలవడం కోసం మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలని అన్ని గ్రామాల కార్యకర్తలు సన్నద్ధం కావాలని దానికోసం నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ,రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఆదరించడం కోసం కార్యకర్తలు కార్యోన్ముకులు కావాలని ఆయన దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,భాస్కర నరసింహ గౌడ్,నందగిరి జగత్ కుమార్,గుండె మల్లేష్ యాదవ్,కట్కూరి లక్ష్మి-వెంకటేష్ గౌడ్, నెల్లికంటి శ్రీశైలం



యాదవ్,నెల్లికంటి నరసింహ,వాంకుడోత్ హాథిరాం నాయక్,కేలోత్ సంపత్ కుమార్,గూడెల్లి బాలరాజ్,గజం భద్రయ్య,కట్కూరి భాస్కర్,కొలను చంద్రమౌళి,సూర్య నాయక్ ,ప్రవీణ్ నాయక్,సిల్వేరు కృష్ణయ్య,గుర్రం భాస్కర్,గంజి మల్లేశం, చెరుపల్లి రాజా రమేష్,శివ,సుమన్,మహేష్,రాజేష్ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాన్ పహాడ్ దర్గా ఉత్సవాలు

సంస్థాన్ నారాయణపురం, జూలై 20(వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డ్ బీసీ కాలనీలో జహాన్ పహాడ్ ఉత్సవాలను పల్చం సత్యం పల్చం శ్రీను ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో 19 నుండి 20 వరకు జాన్ పహాడ్ ఉత్సవాలు ఏర్పాటు చేసిన సందర్భంగా దర్గా కు బట్టిలు పువ్వులు గంధం మట్టిలు సమర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ˆలాల మతాలకు అతీతంగా జరిగే ఈ వేడుకలకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు.

అనంతరం శీను మాట్లాడుతూ పల్చం శ్రీను మాట్లాడుతూ దర్గాను నమ్ముకున్న వారికి ఎలాంటి కోరికలు ఉన్న తీర్చగలిగే శక్తివంతమైన దర్గా అతి పవిత్రంగా పూజించే జరగాకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాల మధ్య పురవీధుల గుండా తిరుగుతూ ఊరి బెల్లం సమర్పిస్తూ మొక్కిన కోరికలు తీర్చిన వారు దర్గాను మనస్ఫూర్తిగా వేడుకున్నందుకు సుఖసంతోషాలతో జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు విచిత్రమైన వేషధారాలతో ఆటపాటలతో అలాగే దూల ఆడుతూ చిన్నారులు సైతం పెద్దలతో సమానంగా నృత్యాలు చేశారు.


అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం



చేశారు ఈ కార్యక్రమంలో మరగుని లింగయ్య . చింతకింది సాయిలు పూల యాదయ్య దీప నరేష్ గుజ్జుల కిష్టయ్య గౌస్ బాబా చాంద్ పాషా ఇమ్మానియేల్ నిఖిల్ జాఫర్ అక్బర్ షబ్బీర్ సోహెల్ పాలకొల్లు జానీ పల్చం నవ్య కిరణ్ రాములు ఉత్తరయ్య శివ దుర్గాప్రసాద్ రాకేష్ మారగోని మహేష్ మరగొండ్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ఆర్థిక సహాయం

మోత్కూర్, జూలై 20(వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద నిరుపేద కుటుంబానికి చెందిన మెకానిక్ వాసం నారాయణ ఇటీవల అకాలమృతి. చెందాడు.మృతునికి ఇద్దరు అవివాహిత కుమార్తెలు ఉన్నారు.




స్పందించిన మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ దాతల సహకారంతో సేకరించిన రూ.22,500 చెక్కును ఆదివారం నాడు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు చేతుల మీదుగా మృతుని కుమార్తెలకు స్వయంగా అందజేశారు .సోషల్ మీడియాలో మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్‌ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో వాట్సప్ గ్రూప్ సభ్యులు ధబ్బేటి సోంబాబు, కారుపోతుల వెంకన్న,బొల్లేపల్లి శ్రావణ్ ,మొరిగాల వెంకన్న,కోమటి జనార్ధన్,మర్రి అనిల్,ఇండ్ల రాంప్రసాద్, బయ్యని రాజు ,మర్రి ఆనందం,కడమంచి రమేష్,కోల శ్రీనివాస్, మన్నే కరుణాకర్, మడిపెల్లి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.






## పద్మశాలి వైకుంఠధమన్నీ ప్రారంబించిన మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం

గట్టుప్పల, జూలై 20(వార్త వేదిక సూర్య): గట్టుప్పల మండల కేంద్రంలో పద్మశాలి వైకుంఠధమం ప్రత్యేక గదులతో నూతనంగా నిర్మించిన వైకుంఠధమన్నీ ఆదివారం మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షుడు నామని జగన్నాధం ,తీరందాసు రాములు, ఇడం వెంకటేశం,నామని బుచ్చయ్య, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్, కర్నాటి శ్రీనివాస్, ,చేరుపల్లి సతయ్య, సామల యాదయ్య,చేరుపల్లి ఆంజనేయులు, జెల్ల మరయ్య,రాపోలు మారుకొండయ్యా, తదితరులు పాల్గొన్నారు

## బిక్షపతి గౌడ్‌ను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

మోటకొండూరు, జూలై 20(వార్త వేదిక సూర్య): మండలంలోని ముత్తి రెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యంతో ఆస్పత్రి లో చికిత్సపొంది డాక్టర్ ల సలహా మేరకు ఇంటి వద్ద ఉంటున్నారు. ఆదివారం అతనిని



ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. తదుపరి ట్రీట్మెంట్ కొరకు నిమ్స్ వైద్యులతో మాట్లాడి వైద్యం అందేలా చూస్తామని అధైర్య పడకుండా ఉండాలని మనోధైర్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు నూనె ముంతల సంతోష్ గౌడ్, సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, రామకృష్ణ, ఏకు సంజీవరెడ్డి, ఓర్సు యాదగిరి, కొమ్మ గాని బిక్షపతి, బొడిగె కిష్టయ్య, బచ్చె రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, బొడిగె మధు, బచ్చె లింగస్వామి, పల్లపు దుర్గేష్, గంధమల్ల చంద్రయ్య, పీట్ల అంజయ్య, గండికోట దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కొండా ఆనంద్ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ధన్యవాదాలు తెల్పిన తొర్ర విష్ణు**

ఆత్మకూరు (ఎం), జూలై 20 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో పద్మశాలి కుటుం బానికి చెందిన కొండా ఆనంద్ మృతి చెందారు. మరణ వార్తను తెలుసుకున్న ప్రభుత్వ విప్ బీర్ల



ఐలయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అన్నారు. మృతుడు కొండా ఆనంద్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటానని మాట ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 20/07/2025, ఆదివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 31,64,411/-**

**శ్రీ స్వామి వారికి 820 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 41,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,12,700/- |
| కైంకర్యములు | - | 1000/- |
| సుప్రభాతం | - | 14,200/- |
| బ్రేక్ దర్శనం | - | 3,13,800/- |
| వ్రతాలు | - | 38,400/- |
| వాహన పూజలు | - | 17,500/- |
| VIP దర్శనం | - | 5,40,000/- |
| ప్రచారశాఖ | - | 6,300/- |
| పాతగుట్ట | - | 21,460/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 4,11,500/- |
| యాదఋషి నిలయం | - | 1,19,314/- |
| సువర్ణ పుష్పార్చన | - | 72,800/- |
| శివాలయం | - | 5,500/- |
| శాశ్వత పూజలు | - | -------- |
| పుష్కరిణి | - | 700/- |
| ప్రసాదవిక్రయం | - | 11,20,320/- |
| లాకర్స్ | - | 400/- |
| అన్నదానం | - | 25,517/- |
| ప్రసాద వితరణ | - | -- |
| లీజస్ | - | 3,02,000/- |
| ఇతరములు | - | -- |












## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి వినతిపత్రం అందజేత

**ఆత్మకూరు (ఎం), జూలై 20 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య కి యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు యాస సుభాష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్,పట్టణ అధ్యక్షులు లోడి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి మోలుగూరీ రాజు, రాచమల్ల ప్రసాద్, చేపూరి సోమేశ్వర్ సాయి,బీసు భాస్కర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**ఆత్మకూరు(ఎం),జూలై 20 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యా గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు



తెలిపిన పల్లెర్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు బిక్షమయ్య గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మంగ శ్రీనివాస్, కంబాలపెల్లి సురేందర్, దండు నవీన్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## శివభక్త మర్కొండేయ స్వామి దేవస్థాన పనులు ప్రారంభం

**గట్టుప్పల,జూలై 20(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివ భక్త మర్కొండేయ స్వామి దేవస్థాన నిర్మాణ పనులను మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు ఇడం భాస్కర్ దేవస్థాన అధ్యక్షుడు అవ్వరి శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి



సంఘం అధ్యక్షుడు నామని జగన్నాథం, పురణమఠం విద్యాసాగర్, జెల్ల షన్ముఖి, విడం వెంకటేశం,పున్న కిషోర్,జెల్ల సూర్యకంతం,నామని వెంకటేశం,గడ్డం కృష్ణయ్య, సామల యాదయ్య,చేరుపల్లి ఆంజనేయులు, చిలుకురి ఆంజయ్య,నారని జగన్, పున్న ఆనంద్, రాపోలు మర్కొండయ్య, జెల్ల శ్రీనివాస్ జెల్ల మరయ్య పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**రామన్నపేట, జూలై 20(వార్త వేదిక సూర్య):** భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి సైదులు మనవడి మొదటి పుట్టినరోజు వేడుక చిట్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్




,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, నాయకులు జంగిలి నరసింహ, కోళ్ల కిషన్ ,పోతుల స్వామి, మేడి రాజు ,పూనుగంటి శ్రీనివాసరావు, పావిరాల నరసింహ ,కర్రె శీను తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్‌పై అవగాహన

**మోత్కూరు,జూలై 20(వార్త వేదిక సూర్య):** విద్యార్థులు యువత , ప్రజలు గంజాయి, డ్రగ్స్ అలవాట్లకు దూరంగా ఉండాలని మోత్కూరు ఏ.ఎస్.ఐ వెంకన్న అన్నారు. ఆదివారం నాడు శ్రీకాంత్ చౌరస్తా వద్ద గంజాయి, డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ యాప్ వల్ల కొన్ని కుటుంబాలకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చెడు మార్గంలోకి వెళ్లకుండా సన్మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు








**నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ .... సేవే లక్ష్యం**

**ప్రేమే మార్గంగా దూసుకువెళ్తున్న కోక బి.ఆర్ ఫౌండేషన్.**

**కె.బి.ఆర్. సామాజిక సేవ కార్యక్రమాలపై వార్తా వేదిక సూర్యదినపత్రిక ప్రత్యేక కథనం**

# ఆపదలో పేదలను అక్కున చేర్చుకుంటూ..

**మోత్కూరు, జూలై 20(వార్త వేదిక సూర్య):**

నిరుపేదలకు ఎక్కడైనా ఆపద వచ్చిందంటే కోక బి.ఆర్. ఫౌండేషన్ తన వంతు సహకారం అందించే లక్ష్యంగా పనిచేస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన కోక బిక్షం తన చిన్నతనం నుంచి తల్లిదండ్రులు





పడుతున్న కష్టాలను చూడటంతో పాటు ఇలాంటి పరిస్థితులు ఏ ఒక్కరికీ (నిరుపేదలకు) రావోద్దని ఫౌండేషన్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న కోక బిక్షం అంటున్నారు. డిగ్రీ (గాడ్యుయేషన్) పూర్తి చేసిన బిక్షం తన స్వగ్రామమైన బుజిలాపురం గ్రామంలో ఆర్.ఎం.పి.డాక్టర్‌గా గత 20 సం.రాలుగా సేవలందిస్తున్నారు. తాను సంపాదించిన డబ్బులను కొంతైనా ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఉమ్మడి నల్లగొండ జిల్లా లో పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రజలకు తన శాయాశక్తులుగా ఆర్థిక సహాయం, సహకారాలు అందిస్తూ వారికి అండగా ఉంటున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు టిఫిన్ బాక్సులు, వాటర్ బాటి%శ్రీ%ళ్లను, నోట్ బుక్స్ లను అందిస్తున్నారు. ఇప్పటికే బుజిలాపురం , మోత్కూరు, అడ్డగూడూరు మండలం కంచనపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన టిపిన్ బాక్సులు అందించారు. అదేవిధంగా నిరుపేద కుటుంబాలను ఎవరైనా అనుకోకుండా ఆకాల మృతి చెందినట్లయితే ఆ"యా కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం క్రింద 5000 రూపాయల నుంచి 10000 రూపాయల వరకు సహాయం అందిస్తూ ఆ కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే బిక్షం తాను అనుకున్నదే తడవుగా వినాయక చవితి పండుగ వచ్చిన క్రమంలో వినాయక చవితి ఊరేగింపు సమయంలో కోలాటం ఆడుతున్న సుమారు 30 మంది మహిళలకు కోలాటం చీరలు (శారీలు ) అందించారు. బిక్షం స్వగ్రామం బుజిలాపురం శ్రీ ఆంజనేయ ఆలయ షెడ్డు,గేటు నిర్మాణానికి 1.60 (ఒక లక్షా అరవై) రూపాయలను నిర్వాకులకు అందజేశారు. బిక్షం డాక్టర్‌గా చేస్తూనే బి.ఆర్.ఎస్ పార్టీలో చురుకుగా పాల్గొంటున్నారు ప్రస్తుతం బి.ఆర్.ఎస్ జిల్లా నాయకునిగా పనిచేస్తున్న బిక్షం తనకు రాజకీయంగా ఇష్టమైన నాయకుల జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తమకు ఇష్టమైన చెర్వుగట్టు దేవాలయానికి వెళ్లి అక్కడికి వస్తున్న భక్తులకు అన్నం, కూర లు ( ఒక ప్యాకెట్)లో తయారుచేసి ఆ పాకెట్ పై నాయకుని బొమ్మతోపాటు తమ బొమ్మను ముద్రించి అక్కడికి వచ్చిన వందలమందికి అన్న ప్యాకెట్లు అందించారు. సంక్రాంతి సమయంలో పాటిమాట్ల గ్రామంలో కబడ్డీ క్రీడాకారులకు ఉపయోగపడే క్రీడా సామాగ్రిని, టీ షర్టులు అందించి వారి మనసును సైతం గెలుచుకున్నారు.

**కరోన సమయంలో .....**

2019 సంవత్సరంలో కరోనా మూలంగా తన స్వగ్రామమైన బుజిలాపురం గ్రామంలో కరోనా బారినపడ్డ బాధితులకు ఇంటింటికి నిత్యవసరాలు సరుకులు అందించి ప్రజల మన్ననాలు పొందారు.

**రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

రక్తం అందించి రెండేళ్ల కిందట యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో. తమ రక్తాన్ని అందించారు.

**అవార్డులు అందుకున్న బిక్షం..**

కె.బి.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నందున పలు సంస్థలు బిక్షం"కు అవార్డుల ప్రధానం చేయడంతో పాటు ప్రశంస పత్రాలు అందుకున్నారు.

**మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత్ సేవారత్న జాతీయ అవార్డు ప్రధానం. .**

సుమారుగా ఆరేళ్ల ప్రతినిత్యం పేద ప్రజలకు సేవే లక్ష్యం ప్రేమే మార్గంగా సేవలందిస్తున్న సేవలను గుర్తించి మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి అవార్డులలో బిక్షం జాతీయ అవార్డు అందుకోవడం తోడు ప్రశంస పత్రం అందుకున్నారు.

**పేదలకు నిరంతరం సేవ చేయడమే కే.బీ.ఆర్ లక్ష్యం. .**

తన చిన్నతనం ఉన్నప్పుడు (బాల్యదశలో) తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను చూసి చలించలేక తాను ఓ స్థాయికి వచ్చినట్లయితే .... తాను సంపాదించిన కొంతమేరకైన ప్రజాసేవ చేయాలని తపనతో కే.బి.ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశానని బిక్షం వార్తా వేదిక సూర్య దినపత్రికతో తన అభిప్రాయాలు ఆదివారం నాడు పాలు పంచుకున్నారు. ఇక పైనుంచి తాను ప్రజలకు ,విద్యార్థులకు ఏలాంటి సహాయ సహకారాలు కావాలన్నా కృషి చేస్తానని చెప్పుకొచ్చారు.. కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గా బిక్షం ఇలాంటి సామాజిక సేవలు చేస్తూ..మరెంతో ఉన్నత స్థాయికి ఎదగాలని "వార్తా వేదిక సూర్య దినపత్రిక "కోరుకుంటుంది.





## చెర్వుగట్టు భక్తులకు కోక బి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# అన్నం ప్యాకెట్లు పంపిణీ

**మోత్కూరు, జూలై 20(వార్త వేదిక సూర్య):** అన్ని ధానాలలో కన్నా అన్నదానం కార్యక్రమం గొప్పదని కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం అన్నారు. ఆదివారం నాడు ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కోక బి.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు దేవాలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 100 మంది భక్తులకు అన్నం ప్యాకెట్లు అందించారు. నిరుపేదలకు ఏలాంటి ఇబ్బందులు వచ్చిన తమ ఫౌండేషన్ ముందుండి తమ శాయశక్తుల మేరకు సహాయ సహకారాలు అందిస్తామని బిక్షం అన్నారు. ఆకలితో ఇబ్బందులు పడుతున్న తమకు సహృదయంతో అన్నం ప్యాకెట్లు అందించి ఆకలి తీర్చినకోక ఫౌండేషన్





సభ్యులను భక్తులు కృతజ్ఞతలు తెలిపినట్లు బిక్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ సభ్యులు చుక్క సోమన్న, కోక రేణుక, కోకగణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్‌లో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 20(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కర్నే ప్రభాకర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచకొండ రవి, కొండ గిరి గౌడ్, చౌట బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, వడ్డేపల్లి రాములు, పాశం కృష్ణ, ఏర్పుల అంజమ్మ, గుండమ్మల సతీష్ కుమార్, బొడ్డుపల్లి గాలయ్య, చిలివేరు శంకర్ , జక్కడి యాదిరెడ్డి, రాసాల వెంకటేష్, ఉప్పల శ్రీను, ఉప్పల ఆంజనేయులు, చిలువేరు ముత్యాలు, చింతకింది ఉష, సికీలా మెట్ల ప్రభాకర్, సుధాకర్, కొప్పు రామకృష్ణ పాల్గొన్నారు.




## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు
# ప్రతీకలు బోనాలు

**టిఎస్‌సివి రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కురుమ**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 20(వార్త వేదిక సూర్య):** తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా కోర్టు మరియు మనసురాబాద్ బీరప్ప దేవాలయం పోచమ్మ దేవాలయం చర్లపల్లి మహంకాళి దేవాలయంలో జరిగిన బోనాల కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు



ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగలు ప్రతికలుగా నిలుస్తాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, కార్తీక్ జనరల్ సెక్రెటరీ, మాజీ జనరల్ సెక్రెటరీ కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి వెంకట యాదవ్, అనన్య లేడీ రిప్రజెంటేటివ్, న్యాయవాదులు గురువయ్య గౌడ్, నరసింహారెడ్డి వెంకట్ ముదిరాజ్, గౌరీష్, జూనియర్ న్యాయవాదులు బాలకృష్ణ, బీరయ్య, తదితరులు పాల్గొన్నారు






## శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజ

### కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ, జూలై 20(వార్త వేదిక సూర్య):** నేరేడుగుమ్మ మండలం కాచరాజు పల్లిలో కొలువైన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వంకునావాత్ బిక్కు నాయక్ పాప నాయక్ శ్రీను నాయక్ రమేష్ నాయక్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన నరసింహారెడ్డి

**దేవరకొండ, జూలై 20(వార్త వేదిక సూర్య):** ఆదివారం రోజున కొండమల్లేపల్లి మండలంలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లాలయ్య నాగమణి గార్ల కుమార్తె కుమారుడు (అక్షర ఆదిత్య) ల కొండమల్లేపల్లి లోని జనప్రియ ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో



పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు & పి ఏ సీ య స్ చైర్మన్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, ఇప్ప తిరుపతి రెడ్డి, ఎలిజర్ల వెంకులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ, జూలై 20(వార్త వేదిక సూర్య):** ఆదివారం చందంపేట మండలంలోని పెద్దమూల గ్రామానికి చెందిన అయ్యగారు బిక్షపతిశర్మ మనుమరాళ్ళు (అభిక్షా



శ్రావణి)ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం దేవరకొండ పట్టణంలో పిపిపి కన్వెన్షన్ హాల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ఎదుల ఎల్లయ్యకు జన్మదిన శుభాకాంక్షలు

**దేవరకొండ, జూలై 20(వార్త వేదిక సూర్య):** ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య మాదిగ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువాతో సన్మానించి న టీపీసీసీ సభ్యులు & పిఎసిఎస్ చైర్మెన్ డాక్టర్ దూదిపాల



వేణుధర్ రెడ్డి వారితో పాటు మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, కొర్ర కోమ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ మొయిన్ పాషా, కోర్ర యుగేందర్, జంగయ్య,సురేష్, కొర్ర నరేష్, శ్రీను,మరియు తదితరులు పాల్గొన్నారు


# విద్యుత్ షాక్‌తో రైతు మృతి..

### జీర్ణించుకోలేకపోతున్న గ్రామస్తులు..

**నల్లగొండ, జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ అన్నదాత మృతి చెందిన సంఘటన నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. చందనపల్లి గ్రామానికి చెందిన రైతు అమరేందర్ రెడ్డి వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందారు. మృతునికి ఒక భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని బంధువులు, గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన మృతి పట్ల మాజీ సర్పంచ్ సురిగి రమేష్ గౌడ్ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదర్శ రైతు అమరేందర్ రెడ్డి మృతి చెందిన వార్త వినగానే నేను తట్టుకోలేక పోయానని వారు గ్రామంలో అందరికీ సుపరిచితుడని అందరిని పలకరిస్తూ తలలో నాలుక లాగా ఉండేవారని వారి జ్ఞాపకాలను గుర్తు చేశారు. పగలనక రాత్రనక నిత్యం తన వ్యవసాయ క్షేత్రంలో పనులు చేసుకుంటూ జీవనం కొనసాగుస్తుం డేవాడని. వ్యవసాయం అంటే అతనికి ప్రాణం ఎప్పుడు చూసినా వ్యవసాయ పనులు చేసుకుంటూ చుట్టుపక్కల వారిని పలకరిస్తూ తన పనుల్లో తాను



నిరుగ్నమయ్యేవారని ఇలాంటి గొప్ప వ్యక్తి మన మధ్యన లేకపోవడం బాధాకరమన్నారు. కానరాని కరెంటు వారిని కాటు వేయడం మేము ఇంకా జీర్ణించుకోలేకపోతున్నామని, మీరు కలిసినప్పుడల్లా ఎంతో ఆప్యాయంగా పలుకరించిన మాట తీరు ఎప్పటికీ మా గుండెల్లో పదిలంగానే ఉంటాయని వారు ఎక్కువగా గ్రామ అభివృద్ధి గురించి మాట్లాడేవారని వారి కుటుంబానికి ఆ దేవుడు అండగా ఉండాలని కోరుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యుల అనుమతితో లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు.



# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి..

### సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, డిమాండ్

**నల్లగొండ,జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
శాలిగౌరారం మండలం జాజిరెడ్డిగూడెం, వంగమర్తి వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ఆపాలని, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండారి డేవిడ్ కుమార్ తెలిపారు. శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ శాలిగౌరారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సరాల తరబడి వంగమర్తి వాగు నుండి నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పనుల పేరుతో రోజుకు వందల లారీలతో ఇసుకను అక్రమంగా తరలిస్తూ ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని అన్నారు.
ఇసుకను పూర్తిస్థాయిలో తరలించడం మూలంగా భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు దెబ్బతింటాయని, నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. రోజుకు వందల సంఖ్యలో లారీలల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోన్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఇసుక తరలింపును ఆపాలని, లేకుంటే మండల వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇసుక క్వారీల్లో వాటర్ ట్రయాంకర్లు,జేసీబీ దౌజర్లు,ఇటాచ్చిలతో ఇసుక దోపిడీ చేస్తున్నారన్నారు. మూసీ నదిని లూటీ చేస్తున్నారని,క్వారీల పేరుతో ఇష్టారాజ్యంగా ఇసుక దోపిడీ జరుగుతున్న ప్రభుత్వ అధికారుల నిఘా లేదని అన్నారు.స్టాక్ యార్డ్,చెక్ పాయింట్లు,వే బ్రిడ్జిల ఊసే లేదని మండిపడ్డారు. లెక్కకు



మించి లారీలతో జియో ట్యాగ్ లేకుండా తరలిస్తున్నారని మండి పడ్డారు. ఇది ఇలా కొనసాగితే మూసినది మట్టిదిబ్బగా మారుతోందని అన్నారు.(టి ఎస్ ఎం డి సి)తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నిబంధనలు తుంగలో తొక్కరని అన్నారు. తుడిమిడి మనిమద్దే వంగమర్తి గురజాల గ్రామాల నుండి మధ్య దళారులు డాక్టర్ల ద్వారా ఇసుక తరలించి ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని అలాంటి వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిలభారత రైతు- కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎమ్.ఎస్) జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గజ్జి రవి సిలువేరు జానయ్య అంబటి వెంకన్న వేముల శంకర్ కుంభం ఎంకన్న బండారు వెంకన్న అంబటి నరసయ్య బివి చారి నిద్ర ఎంకన్న బిరెడ్డి సత్తిరెడ్డి ఏనుగు సత్తిరెడ్డి అయోధ్య అనిల్ నిద్ర ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం..

### 23,24 బీబీనగర్‌లో రాష్ట్ర కమిటీ సమావేశాలు: దండెంపల్లి సరోజ



**నల్లగొండ,జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు,మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజలి ఒక ప్రకటన లో తెలిపారు.

వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయకుండా దాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను రెండుసార్లు ఫోటో తీసి ఆన్లైన్లో పంపితేనే కూలీలకు డబ్బులు ఇస్తామని చెప్పడం చాలా దారుణమని అన్నారు. అనేక ప్రాంతాలలో సిగ్నల్ రాక ఇబ్బందులు ఉన్నాయని మరి అలాంటి పరిస్థితులలో కూలీల పరిస్థితి ఏమి కావాలని ప్రశ్నించారు.

చట్టంలో ఉన్న ప్రకారం పని చేసిన వారికి వారం వారం డబ్బులు ఇవ్వాలని ఎలాంటి ఆంక్షలు ఉండకూడదని చెప్పుంటే మోడీ మాత్రం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ చట్టానికి కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీకి తూట్లు పొడుస్తున్నాడని విమర్శించారు. ఉపాధి రక్షణ కోసం తీసుకోబోయే కార్యక్రమం గురించి ఈ సమావేశంలో చర్చించ బోతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 71 కేంద్రాల్లో ఇల్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని లక్ష మందికి పైగా జీవిస్తున్నారని వారందరికీ ఇంటి స్థలం పట్టాయి ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం గుర్తించిన మిగులు భూములు లక్షకు పైగా ఎకరాలు ఉన్నాయని వాటన్నింటినీ భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని అన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత చట్టాన్ని అమలు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపర్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను అందించాలని సూచించారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేసి రోజు కూలీ 800కు పైగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ఉపాధి హామీ, ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ మిగులు భూములు, ప్రజా పంపిణీ వ్యవస్థ గురించి చర్చించి ఉద్యమాలను రూపొందిస్తామని తెలియజేశారు. ఈ సమావేశాలకు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పాల్గొంటున్నారని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అబాకస్ ద్వారా పిల్లలు గణిత శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ

### అబాకస్ రాష్ట్ర పోటీల్లో నల్లగొండ విద్యార్థుల ప్రతిభ

**నల్లగొండ, జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
పిల్లలు గణితంలో పట్టు సాధించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అబాకస్ అందుకు బాగా దోహదపడుతుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం సిప్ అబాకస్ నల్లగొండ ఇనిస్ట్యూట్ లో రాష్ట్రస్థాయి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బహుమతి ప్రధానం చేశారు.

ఇటీవల హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి గణిత ప్రాడజీ పోటీలో గెలుపొందిన విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడుతూ అబాకస్ ద్వారా విద్యార్థులు గణిత నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి అవకాశాలు ఉందని అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యారంగంలో గణితంతో పోటీపడి విద్యార్థులు పరిగెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. చిన్నారుల్లో మానసిక ఘనన నైపుణ్యాల మెరుగుదల కోసం సంఖ్యా సామర్థ్యాల అభివృద్ధికి ఏకాగ్రతకు మేధస్సు పెరుగుదలకు అబాకస్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. విద్యారంగంలో కీలక మార్పులు వస్తున్న నేపథ్యంలో కొత్త టెక్నాలజి తో చిన్నప్పటినుంచి గణితము మీద పట్టు సాధించుకునేందుకు అబాకస్ ఒక కీలక సాధనంగా పనిచేస్తుందని అన్నారు. అబాకస్ ద్వారా విద్యార్థుల్లో జ్ఞాన నైపుణ్యం మేధాశక్తి బలపడి వారిలో ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని ఆయన అన్నారు.నల్లగొండ బ్రాంచ్ హెడ్ భవాని మాట్లాడుతూ, ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో




రాష్ట్రవ్యాప్తంగా 66 ఇన్స్టిట్యూట్ ల నుంచి 3200 మంది విద్యార్థులు పాల్గొనగా నల్లగొండ నుంచి మొదటిసారిగా 22 మంది పాల్గొన్నారని అందులో 11 మందికి విన్నర్ గా మరియు బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డు రావడం జరిగిందని అన్నారు. నల్లగొండలో మొదటిసారిగా అబాకస్ విద్యా ను అందించడానికి ఇనిస్ట్యూట్ ప్రారంభమైందని నల్లగొండ బస్టాండ్ దగ్గరలో ఉన్న ఇన్స్టిట్యూట్‌లో నల్లగొండ తల్లిదండ్రులు ఉపయోగించుకొని తమ విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి ఇన్స్టిట్యూట్(9948113392) ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పల్లా దేవేందర్ రెడ్డి, కోర్స్ ఇన్స్ట్రక్టర్స్ స్పందన, నవనీత, ఎస్ మనుశ్రీ, యువిన్ , విన్మయి రీయాన్సిక, అభిజ్ఞ, దినేష్ కార్తీక్ ,దుర్గ వర్మ, రిషిధర్ షణ్ముఖ ప్రియా, కృతిక ,నిద్విత్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### జూలై 22న భువనగిరిలో జరిగే చేయూత పెన్షన్‌దారుల

# జిల్లా సదస్సును జయప్రదం చేయండి

### భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

**నల్లగొండ,జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంపుకై మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ముత్తిరెడ్డిగూడెం గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.ఈనెల 22 న భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు సంఘం



శ్రేణులు ఇతర సామాజిక పింఛన్ దారులు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేసారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**